## సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

**తిరుపతి**

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ ఎన్. కేశవరాజు
కేశవ కుప్పం గ్రామం
నొచ్చిలిరాజు పేటకండ్రిక గ్రామం, పోస్టు
కార్వేటినగరం మండలం
చిత్తూరు జిల్లా - 517 582

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం.15 /డి.నెం. 27 / 24, తేది. 10 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ ఎన్. కేశవరాజు, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ ఎన్. కేశవరాజు, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ ఎన్. కేశవరాజు, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) సర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సింగరేణి భవన్ హైదరాబాదులో ఎపిఇఆర్సి కార్యాలయము ఉండడం జరిగినది. ప్రస్తుతము 2014న రాష్ట్రాలు విడిపోయి 2014 తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలుగా విభజించబడ్డాక రాష్ట్ర ఎపిఇఆర్సి కార్యాలయము ఆంధ్రప్రదేశ్ లో ఉంచడం, ప్రారంభించడం సమంజసం. కనుక ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు చూసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే రాష్ట్ర కార్యాలయము వెంటనే ప్రారంభించగలరని కోరుతున్నాను.

జ) గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

2) సర్, ఎపిఎస్పిడిసిఎల్ వారికి నా అభ్యంతరములు / సలహాలు బహిరంగ / వీడియో సమావేశాలలో తెలియచేయడానకి 29-01-2024 తేదీన పుత్తూరు డి.ఇ. కార్యాలయమున నాకు 5 నిమిషాలు సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

జ)	ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4** వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు

O/C

DESPATCHED
DATE 10/1